TELANGANA CAPITAL


# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com

హైదరాబాద్ | సంపుటి : 1 సంచిక: 35 | బుధవారం, మే 15, 2024 | కంప్లిమెంటరీ కాపీ | పేజీలు : 4



2వ పేజీలో...

## అంచనాకు అందని ఓటరు నాడి

### పెరిగిన ఓటింగ్ శాతంతో అందరిలోనూ ధీమా
### రాష్ట్రవ్యాప్తంగా 3శాతం వరకు పెరిగిన ఓట్లు

హైదరాబాద్, : ఓటరు నాడిని అంచనా వేయడం అంత సులువైన పనికాదని పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ మరోసారి నిరూపించింది. గతంలో ఓటు వేసిన తరువాత ఓటరు ఏదో ఒకరకంగా తానెవరివైపు మొగ్గుచూపారో చెప్పకనే చెప్పే పరిస్థితులు ఉండేవి. ఐదు నెలల క్రితం అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో కానీ, సోమవారం లోక్‌సభకు జరిగిన ఎన్నికల్లో కానీ పోలింగ్‌బూత్‌కు వచ్చిన ఓటరు తన అభిప్రాయాన్ని వెల్లడించేందుకు సుముఖత చూపలేదు. ఫలితంగా అభ్యర్థులు, ఆయా పార్టీల్లో మరింత ఉత్కంఠ పెరిగింది. ఈ ఎన్నికలు ఎవరికి అనుకూలం, ఎవరికి ప్రతికూలం అన్నది ఓటింగ్ సరళిని బట్టి అర్థం చేసుకోవడం కష్టంగా మారింది.

వారణాసి, : సార్వత్రిక ఎన్నికల పోరులో భాగంగా ప్రధాని మోదీ మంగళవారం తన సిటింగ్ నియోజకవర్గం వారణాసి నుంచి నామినేషన్ వేశారు. కీలక ఎన్డీఏ నేతలు వెంటరాగా.. ఉదయం జిల్లా మెజిస్ట్రేట్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ స్థానం నుంచి ప్రధాని వరుసగా మూడోసారి పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. నామినేషన్ కార్యక్రమంలో పలువురు ఎన్డీఏ నేతలు పాల్గొన్నారు. భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తదితరులు మోదీ వెంట రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వచ్చారు.



2వ పేజీలో...

## వారణాసిలో మోడీ నామినేషన్



### వరుసగా మూడోసారి ఇక్కడినుంచే పోటీ
### కేంద్రమంత్రులు రాజ్‌నాథ్, అమిత్ షా, సిఎం యోగి
### ఎన్డిఎ నుంచి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ హాజరు



## బీహార్ మాజీ డిప్యూటీ సుశీల్ కుమార్ మోడీ మృతి

### క్యాన్సర్‌కు చికిత్స పొందుతూ తుదిశ్వాస

న్యూఢిల్లీ, : బీహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి, రాజ్యసభ మాజీ ఎంపీ సుశీల్ కుమార్ మోదీ (72) కన్నుమూశారు. గత కొంతకాలంగా క్యాన్సర్‌తో పోరాడుతున్న ఆయన చికిత్స పొందుతూ న్యూఢిల్లీలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో సోమవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని పార్టీ రాష్ట్ర యూనిట్ వెల్లడించింది. తనకు క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయ్యిందని, ఈసారి లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పాల్గొనలేనని సుశీల్ కుమార్ మోదీ గత నెలలో ప్రకటించారు. ఆ ప్రకటన వచ్చి రోజులు గడవక ముందే సుశీల్ కుమార్ మోదీ మరణించడం ఆ పార్టీని కలచివేస్తోంది. సుశీల్ కుమార్ మోదీ బీహార్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా పనిచేశారు. 2005 నుంచి 2013 వరకూ బిహార్ ఉప ముఖ్యమంత్రిగానూ.. 2017 నుంచి 2020 వరకూ బిహార్ ఆర్థిక మంత్రిగా ఉన్నారు. అలాగే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సభ్యుడు కూడా పని చేశారు. సుశీల్ కుమార్ మోదీ మరణంపై బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తీవ్ర సంతాపం ప్రకటించారు. సుశీల్ కుమార్ మోదీ తన జీవితాన్ని బీహార్‌కు అంకితం చేశార న్నారు. బిహార్‌ను జంగిల్ రాజ్ నుంచి బయటకు తీసుకొచ్చి అభివృద్ధి పథంలో నడిపించడంలో సుశీల్ మోదీ కృషి ఎంతో ఉపయోగపడిందని ట్విటర్‌లో పేర్కొన్నారు.



2వ పేజీలో...

హైదరాబాద్, : త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందని రాజ్యసభ సభ్యులు కే. లక్ష్మణ్ అన్నారు. కారు పని అయిపోయిందని విమర్శించారు. జాకీ పెట్టిన లేపినా కారు లేచే ప్రసక్తే లేదని చెప్పారు. భవిష్యత్ అంత బీజేపీ దేనని ప్రజలంతా బీజేపీవైపే చూస్తున్నారని తెలిపారు. హైదరాబాద్ లో లక్ష్మణ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పార్టీల కంటే ఎక్కువ సీట్లు బీజేపీకే వస్తాయని తెలిపారు.

## కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనం ఖాయం

### గ్యారేజీ నుంచి కారు రావడం కష్టం
### ఎన్‌డిఎకు 400 సీట్లు పక్కా : లక్ష్మణ్

## కాంగ్రెస్ హామీలను నమ్మని ప్రజలు

### బిఆర్ఎస్‌కు అనుకూలంగా ఓటు: నామా



హైదరాబాద్, : అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అలవి కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని,కాంగ్రెస్ వైఫల్యాలే బీఆర్ఎస్ విజయానికి సోపానాలని ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బస్సు యాత్రతో రాష్ట్రంలో రాజయకీయ పరిణామాలు వేగంగా మారిపోయాయని పేర్కొన్నారు. బస్సుయాత్రతో బీఆర్ఎస్‌కు తెలంగాణ అంతటా సానుకూల వాతావరణం ఏర్పడిందని స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లోబీఆర్ఎస్‌కు మంచి సీట్లు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ప్రజలు విజ్ఞతతో ఓటు వేశారని, తన గెలుపు కోసం కృషి చేసిన పార్టీ కార్యకర్తలు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు



2వ పేజీలో...

## కేసీఆర్ కామెడీ పాలిటిక్స్

హైదరాబాద్,: ద్యమ సారథిగా, పదేళ్లు తెలంగాణను పాలించిన ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తెలంగాణలో మంచి గుర్తింపు ఉంది. ఇదే సమయంలో కుటుంబ పాలన, అహంకార పూరిత నిర్ణయాలు, మాటలు, ప్రజా సమస్యలను పట్టించుకోక పోవడం తాము చేసిందే అభివృద్ధి అనే భావన.. చివరకు కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి దారితీ శాయి. పదవిలో ఉన్నప్పుడు తన వెనుక బలం, బలగం ఉన్నప్పుడు కేసీఆర్ ఏది చెప్పినా తలాడించారు. పదవి పోయాక కేసీఆర్ స్వరం మారిపోయింది. మరోవైపు పార్టీ ఉనికే ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి నెలకొంది. ఈ సమంయలో కూడా కేసీఆర్ కామెడీ పాలిటిక్స్ చేయడం ఇప్పుడు చర్చనీయాంశమైంది.నరేంద్రమోదీతో పోల్చుకుని దేశ రాజకీయాల్లో చక్రం తిప్పాలనుకున్నారు కేసీఆర్.



## ఇండియా,ఎన్డీఏ కూటమిలకు షాక్

### ప్రాంతీయ పార్టీలదే ఇక హవా
### బిఆర్ఎస్, వైకాపాలు కీలక భూమిక పోషిస్తాయి
### కాంగ్రెస్, బిజెపిలను ప్రజలు తిరస్కరించారు
### బిఆర్ఎస్ కార్యకర్తలు కష్టపడి పనిచేశారు
### కెసిఆర్ బస్సుయాత్రతో అనుకూలంగా పరిస్థితులు
### మీడియా సమావేశంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్

2వ పేజీలో...

రాజన్న సిరిసిల్ల, : పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఈ దేశంలో ప్రాంతీయ పార్టీలే హవా కొనసాగించబోతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇండియా, ఎన్డీఏ కూటమిలకు స్పష్టమైన మెజార్టీ వచ్చే పరిస్థితి లేదని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. ఇండియా, ఎన్డీఏ కూటమిలో లేని పార్టీలు.. బీఆర్ఎస్, వైఎస్సార్‌సీపీ, బీజూ జనతాదళ్ లాంటి ప్రాంతీయ శక్తులే కేంద్రంలో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాయన్నారు. ఇకపోతే ఐదు నెలలు కాంగ్రెస్ ప్రభుత్వం టైం పాస్‌గా నడిపింది. ప్రజల సమస్యల పట్ల అవగాహన లేకుండా.. అన్ని చిల్లరమల్లర అంశాలు తీసుకుని మేడిగడ్డ, శ్వేతపత్రాలు, ఫోన్ ట్యాపింగ్ వంటి అంశాలపై ఫోకస్ చేసి ప్రజల దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం యత్నించిందని కేటీఆర్ మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ సైనికులు అద్భుతమైన పోరాట పటిమ ప్రదర్శించారు. ఈ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించబోతున్నాం. తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ అత్యధిక స్థానాల్లో గెలవబోతుంది. ఈనాడైనా ఏనాడైనా బీఆర్ఎస్ పార్టీనే తెలంగాణ ప్రయోజనాలకు శ్రీరామరక్ష అని ప్రజలకు అర్థమైంది.



2వ పేజీలో...

## మోదీ ఏమైనా జ్యోతిష్యులా..?

### ప్రధాని వ్యాఖ్యలపై ప్రియాంక గాంధీ ఫైర్

డిల్లీ: యూపీలో కాంగ్రెస్ పార్టీ తుడిచిపెట్టుకుపోతుందని ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ తోసిపుచ్చారు. ప్రధాని ఏమైనా జ్యోతిష్యులా అని ప్రియాంక గాంధీ ప్రశ్నించారు.

## మానవత్వంతో స్పందించండి

### –మణికి ప్రాణం పోయండి.. ప్రార్థించే పెదాల కంటే.. సహాయం చేసే చేతుల మిన్న



మంథని, మే 14:మంథనికి చెందిన కొల్లూరి సాయి మణితేజ ఏ మణి లద్నాపూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. గత 15 రోజులుగా కరీంనగర్ లోని అరోగ్య ఆసుపత్రిలో ప్రాణాపాయస్థితిలో కొట్టుమిట్టాడుతూ.. చికిత్స పొందుతున్నాడు. ఒక్కగానొక్క కొడుకు ను ఎలాగైనా బతికించుకోవాలనే కడుపుతీపి తపనతో రోజు రూ.50 వేలకు పైగా ఖర్చుతో తల్లిదండ్రులు రాజేశ్వరి– సమ్మయ్య ఇప్పటి వరకు తమకు ఉన్నదంతా ఊడ్చి పెట్టారు. మరో 15 రోజు ఇలానే ఖర్చుతో కూడిన వైద్యం చేస్తేనే మణి తల్లిదండ్రులకు దక్కే అవకాశం ఉంది. చేతిలో చిలిగవ్వ లేదనే చింతతో కొడుకును ఎలా బతికించుకోవాలో అర్థం కాని నిస్సహాయ స్థితిలో ఉన్న ఆ తల్లిదండ్రులకు సాటి మనుషులుగా సహాయం చేసి మణికంఠకు ప్రాణదాతలుగా మనం మారలేమా.. మనం చేసే ప్రతి రూపాయి సహాయం మణికు ఆయుష్షును పెంచుతుంది. దైవం మానసరూపణే.. తలచి మీకు తోచిన విధంగా ఫోన్ పే, జీపే: నెం. 8885200731, 7207200731 లకు ఆర్థిక సహాయం చేసి ప్రాణదాతలుగా మారగలని కోరుతున్నాము.

## సి.బి.యస్.ఇ 10వ తరగతి 12వ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులతో అల్ఫోర్స్ జయకేతనం

ప్రజా కాంతి విలేఖరి కరీంనగర్ మే 14: సోమవారం రోజున ప్రకటించిన 10,12వ తరగతి ఫలితాల్లో ఆల్ఫోర్స్ సి.బి.యస్.ఇ. కి చెందిన విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడం అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా?వి.నరేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ ట్రైనిటాట్స్ ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల విజయోత్సవ సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడాతూ అల్ఫోర్స్ సి.బి.యస్.ఇ 10వ తరగతితో పాటు 12వ తరగతి ఫలితాల్లో 100% ఉతీర్ణత సాధించినదని విద్యార్థులు అత్యుమ మార్కులను సాధించారని చెప్పారు. చక్కటి ప్రణాళికలతో నిరంతర పర్యావేక్షణతో విద్యార్థులకు పలు దశల్లో పలు పరిక్షలు నిర్వహించి అంశాలలో పట్టు సాధించే విధంగా చేశామని అందుకు ఫలితంగా సి.బి.యస్.ఇ ఫలితల్లో పైచేయి సాధించడమే అని చెప్పారు.10వ తరగతి ఫలితాలువి.శ్రేయాష్ రెడ్డి మరియు జె. చైత్ర 500 మార్కులకు 493 మార్కులు సాధించి 98.6% తో అగ్రస్థానంలో నిలవడమే కాకుండా జిల్లా స్థాయిలోనూ అత్యుత్తమ మార్కులను కైవసం చేసుకోవడం జరిగినదని చెప్పారు. ఎ. అక్షయ 487 మార్కులు, ఎం. లక్ష్మి నంయుక్త 487 మార్కులు, 97.4%, జి. సహస్ర, డి. రుత్విక్, జి. లాన్యశ్రీ 486 మార్కులు 97.2%, జె. నరయు, టి. స్వరజ్ఞ 485 మార్కులు 97%, తదీతర విద్యార్థులు సాధించారని219 మంది విద్యార్థులకు గాను 89 మంది విద్యార్థులు 90% పైగా మార్కులు సాధించారని 12వ తరగతి ఫలితాలుయన్. హేమంత్ 483 మార్కులు సాధించి 96.6% తో అగ్రస్థానంలో నిలిచాడని, సుబోద్ చౌదరి 476 మార్కులు 95.2%, సాయి మంజునాథ్ రెడ్డి 476 మార్కులు 95.2%, జి. లహరి 476 మార్కులు 95.2%, వి. శ్రీముఖి 472 మార్కులు 94.4% సాధించారని తెలిపారు.12 మంది విద్యార్థులు 90% పైగా మార్కులు సాధించారని 100 శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.అద్భుత విజయాలకై ఎల్లవేళల కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు సహకారం అందిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అంచనాకు అందని ఓటరునాడి



మొదటిపేజీ తరువాయి...

అయితే పార్టీలన్నీ తమకే అనుకూలమని చెప్పుకుంటున్నాయి. ఒక పార్లమెంట్ నియోజకవర్గంలో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయి. అక్కడి మొత్తం ఓటర్లు, నమోదైన పోలింగ్ శాతం, అందులో పార్టీల వారీగా పోలైన ఓట్లను అంచనా వేయడం, అదీ మౌనముద్రలోకి జారుకున్న ఓటరు స్థితిని పరిగణనలోకి తీసుకొని అంచనా వేయడం దుర్లభమే అవుతుందని రాజకీయ పరిశీలకులకు చెప్తున్నారు. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు సోమవారం పోలింగ్ ముగిసిన తర్వాత ప్రజల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఉదయం మందకొడిగా ప్రారంభమైన పోలింగ్ సాయంత్రానికి వేగం పుంజుకుని గత ఎన్నికల పోలింగ్ శాతాన్ని అందుకున్నది. ఆరేడు స్థానాల్లో రాష్ట్ర పోలింగ్ సగటు కన్నా ఎక్కువ పోలింగ్ శాతం నమోదైంది. పట్టణ ఓటరు కన్నా గ్రామీణ ఓటరే ఎక్కువ చైత న్యం ప్రదర్శించాడు. ఫలితంగా పట్టణాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం ఎక్కువగా నమోదైంది. ఐదు నెలల క్రితం రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద నెలకొన్న పరిస్థితికి, సోమవారం నాటి లోక్‌సభ ఎన్నికలకు ఏమాత్రం పొంతన లేకుండా పోయింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో పోటీపడిన అభ్యర్థులు, వారు ప్రాతిని ధ్యం వహిస్తున్న పార్టీ శ్రేణులు పోలింగ్‌బూత్‌ల వద్ద మోహరించాయి. ఆయా పోలింగ్ బూత్‌ల పరిధిలో ఎవరు ఓట్లు వేశారు? ఎవరు వేయలేదో సరిచూసుకొని ఓటు వేయనివారిని పోలింగ్‌బూత్‌లకు రప్పించాయి. సోమవారం మాత్రం అటువంటి దృశ్యాలు కనిపించలేదు. జహీరాబాద్, మెదక్, నల్లగొండ, భువనగిరి, ఖమ్మం వంటి స్థానాల్లో రాష్ట్ర సగటు పోలింగ్‌శాతం కన్నా ఎక్కువగా నమోదైంది. హైదరాబాద్, మల్కాజిగిరి, సికింద్రాబాద్, చేవెళ్ల స్థానాల్లో రాష్ట్ర సగటుకన్నా తక్కువగా రికార్డు అయింది. ఎక్కువగా నమోదైన పోలింగ్ ఎవరికి అనుకూలం, ఎవరికి ప్రతికూలం, పోలింగ్‌శాతం తక్కువగా నమోదైన నియోజకవర్గాల్లో ఎవరు లాభపడతారనేది అంచనాకు అందడం లేదు. జాతీయ పార్టీలు రెండూ తొలి నుంచీ ద్విముఖ పోటీగానే భావించాయి. ఈ భావనను, వాటి ఆశలను బీఆర్‌ఎస్ తలకిందులు చేసిందని పోలింగ్ సరళిని బట్టి అర్థమవుతున్నది. రాష్ట్రవ్యాప్తంగా 65 శాతం నమోదైంది. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో నమోదైన 62.72 శాతం కన్నా ఈసారి ఎక్కువగా నమోదు కావడం గమనార్హం. ఈ శాతంలో కొంత మార్పు ఉండే అవకాశం ఉన్నది. జహీరాబాద్, మెదక్, నల్లగొండ, భువనగిరి, ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గాల్లో 70 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. గత పార్లమెంట్ ఎన్నికల్లో 62.72 శాతం పోలింగ్ శాతం నమోదు కాగా ఫలితాలు ఆశ్చర్యపరిచాయి. 2018లో రెండోసారి 88 అసెంబ్లీ స్థానాలతో అధికారంలోకి వచ్చిన బీఆర్‌ఎస్ 9 ఎంపీ స్థానాలను గెలుచుకున్నది. మొత్తం మీద ఈ పెరిగిన పోలింగ్‌శాతం రాష్ట్రంలోని కాంగ్రెస్‌కు, కేంద్రంలో మూడోసారి అధికారం కో సం పోటీపడుతున్న బీజేపీకి కలిసి వస్తుందా? లేదంటే, తెలంగాణ బీఆర్‌ఎస్‌కు కలిసివస్తుందా అన్నది ఉత్కంఠగా మారింది.

## కాంగ్రెస్‌లో బిఆర్ఎస్ విలీనం ఖాయం

మొదటిపేజీ తరువాయి...

నాలుగు విడతల్లోనే బీజేపీ మెజారిటీ సాధించిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ప్రతి పక్ష హోదా కూడా దక్కుతుందో లేదో చూడాలని కే. లక్ష్మణ్ అన్నారు. రేవంత్ రెడ్డిని ప్రజలు నమ్మండం లేదని రాష్టాన్ని అప్పుల కుప్పగా మారుస్తున్నారని ఆరోపించారు. కేవలం ఓట్ల కోసం అడ్డగోలు హామీలు ఇచ్చి రాష్టాన్ని నాశనం చేస్తున్నారని లక్ష్మణ్ తెలిపారు. ఇకపోతే బీజేపీకి 370, ఎన్డీఏ కూటమికి 400 సీట్లు రాబోతున్నాయన్నార. కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా కూడా దక్కదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి హామీలను, దేవళ్లపై పెట్టిన ఒట్టును ప్రజలు నమ్మలేదన్నారు. రాష్ట్రం అప్పుల్లో ఉంటే, హామీలు ఎలా అమలుచేస్తారని విమర్శించారు. హామీల అమలుకు ప్రతి ఏటా రూ. 2 లక్షల కోట్లు కావాలని వివరించారు. సీఎం రేవంత్ సైతం కేసీఆర్ బాటలోనే నడుస్తున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షోభంలోకి తీసుకెళ్తోందని ఘాటుగా స్పందించారు. ధరణి సమస్యల పరిష్కారానికి ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. గ్యారేజ్ నుంచి కారు బయటకు వచ్చే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్‌కు డిపాజిట్లు దక్కడమే గగనమని తెలిపారు. కాంగ్రెస్‌లో, బీఆర్ఎస్ విలీనం ఖాయమన్నారు. రెండు పార్టీలు బీజేపీ గెలుపును ఆపేందుకు యత్నించాయని ఆరోపించారు. కానీ తెలంగాణ ప్రజలు మోదీనామస్మరణ చేశారన్నారు. రైతు రుణమాఫీ చేయకపోతే సీఎం రేవంత్ సర్కారుకు ఆగస్ట్ సంక్షోభం తప్పదని హెచ్చరించారు. బీజేపీ రాజ్యాంగాన్ని మార్చుతుందన్న సీఎం రేవంత్ మాటలను ప్రజలు నమ్మలేదని చెప్పారు. హామీలు అమలుచేయకపోతే ప్రజలు కాదు, కాంగ్రెస్ నేతలే తిరగబడుతారని తెలిపారు.

# వారణాసిలో మోడీ నామినేషన్



మొదటిపేజీ తరువాయి...

దీనికి ముందు కాశీలోని దశాశ్వమేధ ఘాట్ వద్ద ప్రధాని పూజలు నిర్వహించారు. అక్కడే క్రూజ్ షిప్‌లో పర్యటించారు. కాలభైరవ ఆలయంలో పూజల్లో పాల్గొన్నారు. సోమవారం సాయంత్రం యోగితో కలిసి మోదీ.. ఆరు కిలోమీటర్ల మేర భారీ రోడ్‌షో నిర్వహించిన సంగతి తెలిసిందే. అనంతరం కాశీ విశ్వనాథుడి ఆలయంలో పూజలు చేశారు. రాత్రి ఇక్కడే బస చేశారు. నామినేషన్ నిమిత్తం మోదీ పర్యటన ఏర్పాట్లను హోంశాఖ మంత్రి అమిత్‌షా, సీఎం యోగి ఆదిత్యనాథ్ పర్యవేక్షించారు. ఆ పార్టీ సీనియర్ నేత సునీల్ బన్సల్ చాలా రోజుల నుంచి వారణాసిలో ఉండి పనులను చక్కబెట్టారు. ఇక, ఈ రోజు ఉదయం మోదీ 'ఎక్స్' వేదికగా ఒక ఎమోషనల్ వీడియోను షేర్ చేశారు. కాశీతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఏడో విడతలో జూన్ ఒకటిన ఈ స్థానానికి పోలింగ్ జరగనుండగా.. నామినేషన్ దాఖలు చేయడానికి గడువు నేటితో ముగియనుంది. ఇక్కడ ప్రధానిపై కాంగ్రెస్ నుంచి యూపీ రాష్ట్ర పార్టీ శాఖ అధ్యక్షుడు అజయ్‌రాయ్ నిలబడిన సంగతి తెలిసిందే. మోదీపై ఈయన పోటీ చేయడం వరుసగా మూడోసారి కావడం గమనార్హం. 2014లో ప్రధాని తొలిసారి ఇక్కడ పోటీ చేయగా.. 56శాతం ఓట్లతో విజయం సాధించారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన అజయ్ రాయ్‌కి కేవలం 75వేల ఓట్లు దక్కాయి. ఆమ్ ఆద్మీ తరఫున అరవింద్ కేజ్రీవాల్ రెండో స్థానంలో నిలిచారు. ఇక, 2019 ఎన్నికల్లో ప్రధానికి 63 శాతం ఓట్లు రాగా.. అజయ్‌రాయ్‌కి 14శాతం ఓట్లు దక్కాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వారణాసి లోక్ సభ స్థానం నుంచి నామినేషన్ దాఖలు చేశారు. వరసగా మూడోసారి ఇక్కడి నుంచి మోదీ బరిలోకి దిగారు. 2019, 2014లో కూడా వారణాసి నుంచి మోదీ పోటీ చేసి గెలుపొందిన సంగతి తెలిసిందే. నామినేషన్ వేసిన తర్వాత రుద్రాక్ష కన్వెన్షన్ సెంటర్‌లో పార్టీ కార్యకర్తలతో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. వారణాసిలో లోక్‌సభ అభ్యర్థిగా మరోసారి పోటీచేస్తున్న నరేంద్ర మోదీ సోమవారం ఆరు కిలోమీటర్ల మేర పట్టణంలో భారీ రోడ్‌షో నిర్వహించారు. విద్యా రంగ సంస్కర్త మదన్‌మోహన్ మాలవీయా విగ్రహానికి పూలమాల సమర్పించి యాత్రను ప్రారంభించారు. రోడ్‌షోలో ఆయన వెంట యూపీ సీఎం యోగీ ఆదిత్యనాథ్ ఉన్నారు. ప్రధానమంత్రికి ఆహ్వానం పలుకుతూ, కనీసం వంద చోట్ల స్వాగత తోరణాలు ఏర్పాటుచేశారు. కాషాయ దుస్తులు ధరించిన మహిళలు రోడ్డుకు అటు ఇటు పెద్దఎత్తున గుమిగూడి రోడ్‌షోకు స్వాగతం పలికారు. నరేంద్రమోదీపై పూలవర్షం కురిపించారు.

# ఇండియా,ఎన్డీఎ కూటమిలకు షాక్

మొదటిపేజీ తరువాయి...

ఆ రెండు పార్టీలు సన్నాయి నొక్కులు నొక్కడానికి, విమర్శలు చేయడానికి, కేసీఆర్‌ను దూషించడానికి పరిమితం అయ్యాయన్నారు. తెలంగాణకు ఏం చేయకపోయినా అడ్డగోలు విమర్శలు చేశాయి. వీరి వల్ల ఏం కాదని ప్రజలకు అర్థమైపోయింది. ఈ ఎన్నికల్లో చేసిన కృషి స్థానిక సంస్థల ఎన్నికలకు పునాది కాబోతుందని కేటీఆర్ పేర్కొన్నారు. ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీకి అయితే పరిస్థితి బాగుండదు. ఈ ఐదు నెలల్లోనే ఎక్కడ లేని వ్యతిరేకతను మూటగట్టుకుంది. ఐదు నెలల్లోనే అసాధారణ వ్యతిరేకత వచ్చిందన్నారు. అడ్డగోలు హామీలిచ్చి నెరవేర్చలేదనే కోపంతో ప్రజలు ఉన్నట్లు పలువురు నాయకులు చెబుతున్నారు. ఈ ఎన్నికల తర్వాతనైనా కాంగ్రెస్ బుద్ధి తెచ్చుకొని 420 హామీలు అమలు చేయకపోతే ప్రజాక్షేత్రంలో పరాభవం తప్పదు అని కేటీఆర్ హెచ్చరించారు. కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ అన్నట్టు ఈ రెండు పార్టీల వైఖరి ఉందని కేటీఆర్ మండిపడ్డారు. రాష్ట్రంలో మా ప్రభుత్వం చేసిన మంచి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేస్తోంది. కొత్త జిల్లాలను రద్దు చేయాలని, కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలని చిల్లర ప్రయత్నం చేస్తున్నారు. ఆరు గ్యారెంటీలను తుంగలో తొక్కారు. రైతుభరోసా అని చెప్పి మోసం చేశారు. రుణమాఫీ విషయంలో తేదీలు మార్చుతూ సీఎం ఒట్లకు పరిమితమయ్యారు. రైతాంగమంతా కేసీఆర్ ఉన్నప్పుడే వ్యవసాయం బాగుండే అంటున్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రైతులు కర్రుకాల్చి వాత పెట్టినట్టు అర్థమైంది. ఆ వ్యతిరేకత ఓట్ల రూపంలో కనబడుతుంది. ఆడబిడ్డల్లో కూడా కాంగ్రెస్ పార్టీ పట్ల తీవ్రమైన వ్యతిరేకత కనబడింది. కోటి 67 లక్షల మంది ఆడబిడ్డలకు 100 రోజుల్లో 2500 ఇస్తామన్నారు. తులం బంగారం, స్కూటీ అన్నారు.. ఈ హామీలు నెరవేరలేదు. మంచినీళ్ల కోసం బిందెలు పట్టుకుని రో÷–డడెక్కాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో మహిళలు ఈ ప్రభుత్వాన్ని క్షమించే పరిస్థితి లేదు. 4 వేల పెన్షన్ ఇవ్వలేదు. ఈ ఐదు నెలల కాలంలో కాంగ్రెస్‌కు తోడైంది ఏం లేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు. బీజేపీ పట్ల కూడా తెలంగాణ ప్రజలకు సానుకూలత లేదు. తెలంగాణ నుంచి నలుగురు ఎంపీలను గెలిపించినా ఏం అభివృద్ధి జరగలేదు. పెట్రోల్, డిజీల్, నిత్యావసర వస్తువుల ధరలు పిరం అయిన తర్వాత మోదీ మీద వ్యతిరేకత కనబడుతుంది. కాంగ్రెస్, బీజేపీ వైఫల్యాలను అర్థం చేసుకుని 17 నియోజకవర్గాల్లో బలమైన అభ్యర్థులను నిలబెట్టాం. 50 శాతం సీట్లను బీసీలకు కేటాయించి సామాజిక సమతూకాన్ని పాటించి, బలహీన వర్గాలకు బీఆర్ఎస్ పార్టీ న్యాయం చేసిందని కేటీఆర్ తెలిపారు. బలమైన సీనియర్ నాయకులను పోటీలో పెట్టాం. కాంగ్రెస్ పార్టీ మాత్రం చివరి నిమిషంలో వచ్చిన పారాచూట్ లీడర్లకు సీట్లు కేటాయించింది. బీజేపీ అభ్యర్థులు ఆరేడుగురు, కాంగ్రెస్‌లో నలుగురు అభ్యర్థులు మా పార్టీ నుంచి పోయిన వారే ఉన్నారు. దీంతో ఆ పార్టీ అభ్యర్థుల పట్ల విముఖత కనబడింది. మా అభ్యర్థుల పట్ల ప్రజల్లో సానుకూలత కనబడింది. ఇవాళ రెండు జాతీయ పార్టీలకు ముచ్చెటలు పట్టించే పరిస్థితి గులాబీ దండు తీసుకొచ్చింది. ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ అన్నట్టు వ్యవహారం నడుస్తోంది. ఆరేడు సీట్లలో కాంగ్రెస్ పార్టీ బలహీనమైన నాయకులను పెట్టింది. కరీంనగర్, నిజామాబాద్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి ఇలా ఆరేడు సీట్లలో డమ్మీ అభ్యర్థులను పెట్టి బీజేపీని గెలిపించేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నించాడు. కిషన్ రెడ్డి కంటే ఎక్కువ రేవంత్ రెడ్డి కష్టపడ్డాడు అని కేటీఆర్ పేర్కొన్నారు.

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కష్టపడ్డ గులాబీ సైనికులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ బస్సు యాత్రతో ఆదిలాబాద్ నుంచి అలంపూర్ దాకా గులాబీ సైన్యంలో గుండెల నిండా ఆత్మవిశ్వాసం కనబడుతోంది కేటీఆర్ స్పష్టం చేశారు. శాసనసభ ఎన్నికల్లో పరాభవం పాలైనప్పటికీ, రకరకాల కుట్రలు, కుతంత్రాలతో పార్టీలో నుంచి నాయకులు తీసుకోని పోయినప్పటికీ, గ్రామగ్రామనా, ప్రతి పట్టణంలో మొక్కవోని దీక్షతో గులాబీ సైనికులు పని చేశారు. ఒక వైపు క్షేత్ర స్థాయిలో నాయకులు, కార్యకర్తలు బలంగా పని చేశారు. మరోవైపు సోషల్ మీడియాలో ప్రత్యర్థుల దుష్ప్రచారాలు, విమర్శలను తిప్పికొడుతూ అద్భుతంగా పని చేసిన సోషల్ మీడియా వారియర్స్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు. ప్రభుత్వం కేసులు పెట్టే ప్రయత్నం చేసినా చురుకుగా పని చేసి బీఆర్ఎస్ పార్టీ గెలవాల్సిన అవశ్యకతను వివరించారు అని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం దాడులను, కేసులను, కుట్రలను, కుతంత్రాలను, స్వార్థపరుల రాజకీయ ఎత్తుగడలను తిప్పికొట్టారు. మొక్కవోని ధైర్యంతో ముందుకు పోయాం. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చేపట్టిన కేసీఆర్ బస్సు యాత్ర రాష్ట్ర రాజకీయాలను ఒక మలుపు తిప్పింది. 17 రోజుల బస్సు యాత్రతో జాతీయ పార్టీల నాయకత్వాలు దిగివచ్చాయి. ఏ జిల్లాకు పోయినా, నియోజకవర్గం, పట్టణం పోయినా కేసీఆర్‌కు బ్రహ్మరథం పట్టారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ దాకా గులాబీ సైన్యంలో గుండెల నిండా ఆత్మవిశ్వాసం కనబడుతోంది. గులాబీ సైనికులు రెండు జాతీయ పార్టీలకు ముచ్చెటమలు పట్టించారు. కేసీఆర్ పోరు బాటకు జనం నుంచి వచ్చిన స్పందనతో కార్యకర్తల్లో ఉత్సాహం జోష్ వచ్చింది అని కేటీఆర్ తెలిపారు.

# కేసీఆర్ కామెడీ పాలిటిక్స్

మొదటిపేజీ తరువాయి...

గుజరాత్‌కు మూడుసార్లు ముఖ్యమంత్రి అయిన మోదీ.. తర్వాత దేశానికి ప్రధాని అయ్యారు. రెండు పర్యాయాలు సమర్థవంతంగా పనిచేశారు. ఆయనలాగానే తెలంగాణ మోడల్‌తో దేశ రాజకీయాల్లోకి రావాలని భావించారు. ప్రధాని పదవిపై ఆశలు పెట్టుకున్నారు. ఈమేరు టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చారు. పొత్తుల కోసం ప్రాంతీయ పార్టీల చుట్టూ తిరిగారు. కానీ కేసీఆర్‌ను ఎవరూ నమ్మలేదు. దీంతో సొంతంగా రాజకీయాలు చేస్తానని బీఆర్ఎస్ విస్తరణ చేపట్టారు. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, మధ్యప్రదేశ్‌లోని నేతలకు డబ్బులు ఇచ్చి బీఆర్ఎస్‌లో చేర్చుకున్నారు.అయితే పార్లమెంటు ఎన్నికలకు ఆరు నెలల ముందు వచ్చిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ పార్టీ బొక్కబోర్లా పడింది. తెలంగాణ ప్రజలు ఓటుతో కొట్టిన దెబ్బకు కారు షెడ్డుకు పోయింది. ఈ క్రమంలో పార్టీలో ఇన్నాళ్లూ పదవులు అనుభవించిన నేతలు బీఆర్ఎస్‌ను వీడుతున్నారు. ఇప్పటికే చాలా మంది అధికార కాంగ్రెస్‌లో చేరారు. దీంతో పార్టీ ఉనికే ప్రశ్నార్థకమైంది. ఈ తరుణంలో వచ్చిన లోక్‌సభ ఎన్నికల్లో పరువు కోపం పాకులాడుతున్నారు గులాబీ లీడర్లు. కనసీ స్థానాలు గెలవాలని చమటోడ్చారు.పార్టీ ఓడిపోయి.. ఉనికే ప్రశ్నార్థకంగా మారిన తరుణంలోనూ కేసీఆర్‌కు ప్రధాని పదవిపై ఆశ తగ్గలేదు. లోక్‌సభ ఎన్నికల తర్వాత ప్రాంతీయ పార్టీలతో కూటమి ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. అవసరమైతే దేశ రాజకీయాల్లో చక్రం తిప్పుతానని, కుదిరితే ప్రధాని పదవి కూడా చేపడతానని ప్రకటించారు. ఇప్పుడు ఇదే అందరికీ కామెడీగా అనిపిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో ఎన్ని సీట్లు గెలుస్తారో చెప్పలేని స్థితిలో ఉన్న గులాబీ బాస్.. ఎన్నికల తర్వాత మాత్రం జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పుతానని అనడం, ప్రధాని అవుతానని వ్యాఖ్యానించడం చూసి అందరూ నవ్వుకుంటున్నారు. ఉట్టికి ఎగరలేనమ్మ.. ఆకాశానికి ఎగురుతానందట అన్న చందంగా కేసీఆర్ మాటలు ఉన్నాయని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. కేసీఆర్, కేటీఆర్‌పై తెలంగాణ ప్రజలకు ఉన్న కోపం ఇంకా తగ్గలేదు. ఓడిపోయినా అహంకార పూరిత మాటలు మానడం లేదు. దీంతో కేసీఆర్‌ను ఇంకా గట్టిదెబ్బ కొట్టాలన్న భావనలో తెలంగాణ ప్రజలు ఉన్నారు. ఈ తరుణంలో పార్టీని కాపాడుకోవాల్సింది పోయి.. ప్రధాని అవుతాను..

## మోదీ ఏమైనా జ్యోతిష్యులా..?

మొదటిపేజీ తరువాయి...

తాము లోక్‌సభ ఎన్నికల్లో 400 స్థానాలకు పైగా సాధించాలనే లక్ష్యంతో ముందుకెళుతున్నామని, కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఏమాత్రం ఆదరణ లేదని, యూపీలో కాంగ్రెస్ కనుమరుగవుతుందని ప్రధాని మోదీ అంతకుముందు వ్యాఖ్యానించారు. మోదీ వ్యాఖ్యలపై ప్రియాంక గాంధీ ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ ఏ పార్టీ ఏం చేసిందనేది ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. ముందు బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో తామేం చేశామో కాషాయ పాలకులు తెలుసుకోవాలని హితవు పలికారు. ఆపై కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలు ఏం చేస్తున్నాయనేది అర్థం చేసుకోవాలని అన్నారు. ఈ విషయాలను ప్రజలు బేరీజు వేసుకుని ఓటు వేయాలని ప్రజలకు ప్రియాంక గాంధీ పిలుపు ఇచ్చారు. రాజ్యాంగాన్ని మారుస్తామని మాట్లాడేవారి నుంచి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. కాంగ్రెస్ కంచుకోటలు రాయ్‌బరేలి, అమేథిల నుంచి పోటీ చేస్తున్న రాహుల్ గాంధీ, కిషోరి లాల్ శర్మ ఘనవిజయం సాధిస్తారని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ రెండు స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు దినేష్ ప్రతాప్ సింగ్, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీలకు భంగపాటు తప్పదని అన్నారు.


## సంపాదకీయం

బుధవారం, మే 15, 2024

### చార్ సౌ... సాధ్యమేనా

లోక్‌సభ ఎన్నికల్లో మూడోసారి గెలిచి సత్తా చాటాలని భారతీయ జనతా పార్టీ ఆరాటపడుతోంది. 2024 ఎన్నికల్లో 400 సీట్లు గెలిచేందుకు బీజేపీ ఇప్పటికే రూట్‌మ్యాప్‌ను ప్రకటించింది. కొత్త పొత్తులు, విపక్ష నేతలను పార్టీలను చేర్చుకోవటంతో బాటు 2019లో ఓడిన స్థానాల మీద ప్రత్యేక దృష్టి పెట్టింది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ బరిలో నిలిచే సీట్లు 450. మోదీ చెబుతున్నట్లు బీజేపీ 370 గెలవాలంటే పోటీచేసే మొత్తం సీట్లలో ఏకంగా 82 శాతం సీట్లు గెలవాల్సి ఉంది. ఇప్పటి వరకు బీజేపీ చరిత్రలో ఆ పార్టీ 2019లో 70 శాతం సీట్లలో గెలిచింది. ఆ ఎన్నికల్లో 436 సీట్లకు పోటీ చేసి 303 సీట్లను బీజేపీ గెలుచుకోగలిగింది. పై సమీకరణాల నేపథ్యంలో బీజేపీ, దాని మిత్ర పక్షాలు కనీసం గతంలో గెలుచుకున్న సీట్లలో 60 నుంచి 70 సీట్లు కోల్పోయే పరిస్థితి నెలకొన్న నేపథ్యంలోనే బీజేపీ రెండు మెట్లు దిగి ఏపీ, ఒడిసా వంటి రాష్ట్రాల్లో పొత్తుకు సిద్ధపడింది. 2019 ఎన్నికల్లో గెలుచుకున్న303కు అదనంగా మరో 97 స్థానాలు గెలిచి, 1984లో ఇందిరాగాంధీ మరణం తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన 49% ఓట్లు, 404 సీట్ల రికార్డును తిరగరాయాలని పనిచేస్తోంది. దీనికోసం 'అబ్ కీ బార్.. చార్ సౌ కీ పార్' అనే ఆకర్షణీయమైన నినాదాన్ని ఆ పార్టీ ప్రచారం చేస్తోంది. ప్రపంచపు అతిపెద్ద ప్రజాస్వామ్య దేశపు కీలక రాజకీయ పక్షంగా బీజేపీ ఆకాంక్ష మెచ్చుకోదగినదే అయినా క్షేత్రస్థాయి వాతావరణం మాత్రం అదంత సులభం కాదనే సందేశాలు పంపుతోంది. బీజేపీకి ఆయువుపట్టుగా ఉన్న రాష్ట్రాలో ఉత్తరప్రదేశ్ మొదటిది. ఇక్కడి 80 లోక్‌సభ సీట్లలో 2019లో ఆ పార్టీ 62 సీట్లు గెలిచింది. నాడు ఆ మిగిలిన స్థానాల్లో బీఎస్పీ 10, ఎస్పీ 5, ఇతరులు 3 స్థానాలు గెలుచుకున్నాయి. అయితే, 2022 యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 41.29 శాతం ఓట్లకే పరిమితమైంది. యూపీలో మోదీ, యోగి చరిష్మా, అయోధ్య అంశాలు బీజేపీకి కలిసొచ్చే మాట నిజమే అయినా, ఈసారి అక్కడ సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీపార్టీ పొత్తుకు సిద్ధమయ్యాయి. మొత్తం 80 సీట్లలో 62 స్థానాల్లో ఎస్పీ, 17 సీట్లలో కాంగ్రెస్, 1 స్థానంలో ఆప్ పార్టీలు పోటీ చేయనున్నాయి. ఇక్కడ మాయావతి ఒంటరిగా పోటీచేయటం వల్ల 2019లో బీజేపీ సాధించిన 62 సీట్లలో కనీసం 15 సీట్లలో కోత పడే ప్రమాదం ఉంది. ఇక బీహార్ విషయానికి వస్తే.. అక్కడున్న మొత్తం 40 సీట్లలో 2019లో బీజేపీ 17, దాని నాటి మిత్రపక్షం జేడీయూ 16, లోక్‌జనశక్తి పార్టీ 6 సీట్లు సాధించాయి. అయితే, ఆ తర్వాత నితీష్ కుమార్ లాలూయాదవ్ ఆర్జేడీతో చేతులు కలిపి అసెంబ్లీ ఎన్నికల్లో నెగ్గి సీఎంగా బాధ్యతలు చేపట్టి, తాజాగా తిరిగి ఎన్డీయేలో చేరారు. ఈ గోడదూకుడు వ్యవహారం నితీష్‌తో బాటు బీజేపీకి కూడా చెడ్డపేరు తీసుకొచ్చింది. దీనికి తోడు కాంగ్రెస్, ఆర్జేడీ, వామపక్షాలతో పొత్తు పెట్టుకోవటంతో అక్కడ ఈసారి ఎన్డీయే సీట్లు సగానికి కోతపడనున్నాయని సర్వేలు చెబుతున్నాయి. ఆ పక్కనే ఉన్న జార్ఖండ్‌లో 14 సీట్లు ఉండగా, 2019లో బీజేపీకి 11, దాని మిత్రపక్షమైన ఏజేఎస్‌యు ఒక స్థానంలో గెలిచింది. 2024లో కాంగ్రెస్ 7, జేఎంఎం 5, వామపక్షాలు 2 స్థానాల్లో ఇక్కడ బరిలో దిగనున్నాయి. హేమంత్ సోరెన్ రాజీనామా తర్వాతి పరిణామాలు ఇక్కడ కాంగ్రెస్- జేఎంఎం కూటమి వల్ల బీజేపీ ఆరు సీట్లకి మించి గెలవటం కష్టమనే అభిప్రాయం ఉంది. మహారాష్ట్రలోని 48 సీట్లలో 2019లో బీజేపీ 23, శివసేన 18 స్థానాలు గెలవగా, కాంగ్రెస్, ఎంఐఎం చెరొకస్థానం, ఎన్సీపీ 4 సీట్లు గెలిచింది. కానీ, అసెంబ్లీ ఎన్నికల తర్వాత శివసేన.. కాంగ్రెస్, ఎన్సీపీతో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేయటం, అది శివసేన చీలికతో ప్రభుత్వం పడిపోవటం జరిగింది. ఈసారి శివసేన (ఉద్ధవ్) 19, కాంగ్రెస్16, శరద్పవార్‌ఎన్సీపీ 9 స్థానాల్లో పొత్తుమీద పోటీ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇక్కడ కూటమి అవకాశాలు గతంలో కంటే మెరుగుపడ్డాయని సమాచారం. ఇక్కడ బీజేపీ బలం గతంలో కంటే తగ్గే అవకాశం ఉండటం ఇండియా కూటమికి కలిసొచ్చే అంశం కావచ్చు. ఇటీవలి మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో బీజేపీ అధికారంలోకి వచ్చిన మాట నిజమే అయినా కాంగ్రెస్, బీజేపీల మధ్య ఓట్ల శాతం తక్కువే. ఈ మూడు రాష్ట్రాల్లోని 65 సీట్లలో 2019లో బీజేపీ 61 స్థానాల్లో గెలిచింది. 2024 ఎన్నికల్లో బీజేపీ ఈ మూడు రాష్ట్రాల్లో 40 సీట్లకు మించి సాధించే అవకాశం లేదని సర్వేలు చెబుతున్నాయి. ఇక.. గుజరాత్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లలోని 52 లోక్‌సభ సీట్లుండగా, 2019లో వీటిన్నింటిలోనూ బీజేపీయే గెలిచింది. కానీ, ప్రస్తుతం హిమాచల్‌లో కాంగ్రెస్ అధికారంలో ఉండటం, ఢిల్లీ, గుజరాత్‌లో కాంగ్రెస్- ఆప్‌తో పొత్తు, హర్యానాలో వీస్తున్న కాంగ్రెస్ సానుకూల పవనాల వల్ల ఈ 5 రాష్ట్రాల్లో బీజేపీ గతంలో కంటే 12 సీట్లు కోల్పోయే ప్రమాదం పొంచి ఉంది. ఇక దక్షిణాదిన గల తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, కర్నాటక, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణలలో మొత్తం 128 సీట్లుండగా, 2019లో బీజేపీ కర్ణాటకలో 25, తెలంగాణలో 4 సీట్లు గెలిచింది.

# కులీనుల కోటపైకి నరేంద్రుడి జైత్రయాత్ర....!




పది సంవత్సరాల క్రితం, 16వ లోక్‌సభ ఎన్నికలలో నరేంద్ర మోదీకి వ్యతిరేకంగా ఓటింగ్‌ను ప్రభావితం చేసేందుకు రచయిత సల్మాన్ రష్దీ, హార్వర్డ్ ప్రొఫెసర్ హెూమీ భాభా, చిత్రకారుడు అనీష్ కపూర్ మొదలైన ప్రముఖులు ఒక బ్రిటిష్ దినపత్రికలో ఒక సంయుక్త లేఖను ప్రచురించారు. వారు నరేంద్ర మోదీ 'నైతిక వ్యక్తిత్వమూ, రాజకీయ నైతికత లేని వ్యక్తి' అని వారు ఆరోపించారు. 'ఆయన ప్రధానమంత్రి అయిన పక్షంలో, సమ్మిళిత సమాజ నిర్మాణ ఆదర్శాన్ని ఔదల దాల్చిన భారత్ భవిష్యత్తుకు ఎనలేని హాని వాటిల్లుతుంది' అని వారు ఆ లేఖలో వాదించారు. 'ది ఎకనామిస్ట్' వారి వాదనను సమర్థించింది. నరేంద్ర మోదీ పది సంవత్సరాల ప్రధానమంత్రిత్వంలో భారతీయ ఓటర్లు మూడోసారి కూడా ఆయనకు దేశ పాలనాధికారాలను అప్పగించే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయన్న సూచనలు సైతం, మోదీ నాయకత్వం పట్ల ఆ మేధావుల ఆందోళనను తగ్గించినట్లు కనిపించడం లేదు. రాహుల్‌గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్‌ను బీజేపీ మరోసారి చిత్తుగా ఓడించినట్లు జూన్ 4 ఫలితాలు స్పష్టం చేస్తే, విదేశాలలోని మోదీ విమర్శకులు, భారతదేశ ప్రతిపక్షంతో జట్టు కట్టి, మోదీ నేతృత్వంలోని బీజేపీ సాధించిన హ్యాట్రిక్ న్యాయబద్ధతను తప్పక ప్రశ్నిస్తారు. వారి విశాల లక్ష్యం భారతదేశ విజయగాథ గురించి వాణిజ్య ప్రపంచ దిగ్గజాలు, రాజకీయ నిర్ణయాల రూపకర్తల మనస్సులలో అనుమానాలను రేకెత్తించడమే. నిరంకుశ పాలకుడు అనే ముద్ర వేయడం ద్వారా మోదీని మరో మురికి వివాదంలోకి లాగడం కూడా వారి అసలు లక్ష్యం. పాశ్చాత్య భావజాలాల ప్రేరితులు, విశాల దృక్పథం గల వ్యక్తులు, ప్రగతిశీల, లౌకిక వాద భావ స్రవంతులతో ప్రభావితమైన విద్యాధికులతో కూడిన సుసంఘటిత బృందాలను కొందరు తరచు 'కాంగ్రెస్ వ్యవస్థ'గా అభివర్ణించడం కద్దు. అయితే ఈ వ్యవస్థ ప్రాభవం గతించిపోయింది. ఒకనాడు సర్వ శక్తిమంతులైన ఈ రాజకీయ, సామాజిక కులీనుల గురించి ఇటీవల జర్నలిస్ట్ తవ్లీన్‌సింగ్ పరిహాసపూర్వకంగా ఇలా రాశారు: 'నిజమేమిటంటే మనం ఏ భారతీయ భాషా మాట్లాడం. మన ఆంగ్ల భాషా ప్రావీణ్యానికి ఎంతగానో గర్విస్తాం. మనం నెహ్రూ %-% గాంధీ వంశానికి, దాని వారసులకు విధేయులం. ఎందుకంటే వారు పూర్తిగా మన లాంటివారే. పార్లమెంటు ఒక ప్రైవేట్ సభ్యుల క్లబ్‌గా మారిపోయింది. దీని గురించి మనమేమీ కలత చెందం. ఎందుకంటే అది మన క్లబ్'. అవును, అది వారి క్లబ్. ఇతరులు ఆ క్లబ్‌లోకి రావడాన్ని వారు సహించరు. సహించక పోగా ద్వేషిస్తారు. నరేంద్ర మోదీ తమ ప్రధానమంత్రి అభ్యర్థి అని బీజేపీ ప్రకటించినప్పుడు మాజీ దౌత్యవేత్త, కాంగ్రెస్ ప్రముఖుడు మణి శంకర్ అయ్యర్ ఆయన్ని ఎలా ఎగతాళి చేశాడో గుర్తున్నదా? గుజరాత్‌కు వెళ్లి చాయ్ అమ్ముకోమని మోదీకి అయ్యర్ సూచించాడు. మోదీ సామాన్య మూలాలను అయ్యర్ అలా అపహసించాడు. కాంగ్రెస్ కులీనుల అభిజాత్యమది. బీజేపీ ప్రభుత్వాలు గతంలో ఈ కులీన శ్రేణులను తమలో కలుపుకునేందుకు, వారి సుహృద్భావాన్ని పొందేందుకు ప్రయత్నించాయి. అయితే పెద్దగా సఫలం కాలేదు. మోదీ పూర్తిగా ఆ కులీన శ్రేణులకు చెందని, ప్రాంతీయ మూలాలు ఉన్న, భారతీయ భాషలు, స్థానిక సంస్కృతులతో మమేకమైన వారిపై పూర్తిగా ఆధారపడ్డారు. తన రాజకీయోన్నతికి వారినే ప్రధాన ఆలంబన చేసుకున్నారు. బీజేపీ ప్రోత్సహించిన ఈ జన శ్రేణులు తమ హిందూ అస్తిత్వానికి పరిపూర్ణంగా గర్వించే వ్యక్తులు తమ మత విశ్వాసాలు, తమ సాంస్కృతిక సంప్రదాయాలు కలగలసి పోవడంపై ఎలాంటి సంకోచాలు లేనివారు. హిందువులమని చెప్పుకోవడానికి కించిత్ కూడా భయపడనివారు. సుదీర్ఘకాలంగా తాము రాజకీయంగా అస్వతంత్రులమయినందుకు కలవరపడుతున్నవారు. తొలుత విదేశీయులు, ఆ తరువాత ఆంగ్ల మానసపుత్రులైన కాంగ్రెస్ పాలనలో మగ్గిపోయినందుకు చింతిస్తూ ఆ బానిసత్వాన్ని పూర్తిగా వదిలించుకుని స్వతంత్ర వ్యక్తిత్వం, అస్తిత్వంతో వర్ధిల్లేందుకు చాలా కాలంగా వారు ఆరాటపడుతున్నారు. ఎట్టకేలకు వారి ఆరాటం నెరవేరింది. తమ హిందూ అస్తిత్వాన్ని వారు ఇప్పుడు సగర్వంగా ప్రకటించుకుంటున్నారు. దేశాన్ని అధికారికంగా 'ఇండియా' అని పిలిచే ఆనవాయితీకి స్వస్తి చెప్పి, మరింత ప్రామాణికమైన 'భారత్' అనే పేరును సకల సందర్భాలలోను వాడాలని ప్రభుత్వం నిర్ణయించడమే దేశ చరిత్రలో కాంగ్రెస్ కులీనేతర జనశ్రేణుల యుగం ఆరంభమయిందనడానికి ఒక తిరుగులేని నిదర్శనం. మోదీ నాయకత్వంలో భారత్ తన పాత (బానిసత్వ) చరిత్రకు చెల్లుచీటీ రాసి ఒక కొత్త చరిత్ర సృష్టికి పూనుకున్నది. తన కొత్త సంకల్పాన్ని అవిఘ్నంగా నెరవేర్చుకుంటున్నది. ఇండియా ఇప్పుడు భారత్, సర్వ శక్తిమంతమైన దేశం. మోదీ ప్రత్యర్థులలో కొంతమంది ఆయన్ని ఒక సంధికాల నేతగా మాత్రమే పరిగణించారు. కాంగ్రెస్ ప్రభుత్వాల స్వయంకృతాపరాధాల నుంచి లబ్ధి పొందిన వ్యక్తి అని భావించారు. అయితే వారు పూర్తిగా పొరపడ్డారు. 2014లో గుజరాత్ నుంచి జాతీయ రాజకీయాలకి ప్రవేశించి మధ్యాహ్న మార్తాండుడులా వెలుగొందుతున్న నరేంద్ర మోదీని ప్రజలు రెండు విధాలుగా చూశారు. దృఢ సంకల్పుడు, హిందువుల ప్రయోజనాలను పరిరక్షించడానికే ప్రథమ ప్రాధాన్యమిచ్చేనాయకుడుగాను తన సొంత రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ నవీకరణ కార్యక్రమాన్ని పటిష్ఠంగా అమలుపరిచిన సమర్థ పరిపాలకుడుగా ఆయన్ని చూశారు. అప్పటికి ఆయన అఖిల భారత ప్రఖ్యాతి పొందిన నేత కాదు. ఆయనకు తొలుత మద్దతునిచ్చినవారు నిబద్ధులైన హిందూ జాతీయ వాదులు, వాణిజ్య వర్గాలు, ఉత్తర భారతావని, పశ్చిమ భారత రాష్ట్రాలలోని మధ్యతరగతి ప్రజలు. 2019 నాటికి మోదీ అద్వితీయుడైన జాతీయ నాయకుడుగా ప్రభవించారు తీవ్ర జాతీయవాదిగా పేరు పొందారు. ఆయన అమలుపరిచిన పేదల సంక్షేమ పథకాలు, పాలనా వ్యవస్థలో అవినీతిని రూపు మాపేందుకు చేపట్టిన చర్యలు రాజీపడని జాతీయవాది అనే ప్రతిష్ఠను మరింతగా ఇనుమడింపచేశాయి. 2019-24 సంవత్సరాల మధ్య మోదీ సంపూర్ణ జన ప్రియ నేత స్థాయి నుంచి దేశ ప్రజలు పరిపూర్ణంగా ఆరాధించే నాయకుడుగా పరిణమించారు. ఇందుకు రెండు అంశాలు విశేషంగా తోడ్పడ్డాయి. అవి ఆయన రాజకీయ దక్షతకు అద్దం పట్టాయి. వాటిలో మొదటిది జమ్మూ-కశ్మీర్‌ను పూర్తిగా భారత్‌లో అంతర్భాగం చేస్తా మని బీజేపీ దశాబ్దాలుగా చేస్తోన్న వాగ్దానాన్ని అమలుపరచడం. రెండోది అయోధ్యలో 16వ శతాబ్ది మసీదును కూల్చివేసిన స్థలంలో హిందూ ఆలయ నిర్మాణం. అయోధ్య శుభ పరిణామంతో మోదీ కీర్తి ప్రతిష్ఠలు పెరిగిపోయాయి. కేవలం ఒక రాజకీయ నాయకుడుగా కంటే అంతకుమించి మరెంతో సమున్నతమైన గౌరవ భావంతో దేశ ప్రజలు ఆయన్ని చూడసాగారు. జాతి ప్రశస్తికి ఒక ప్రతీకగా మోదీ వెలుగొందసాగారు. మోదీ ప్రభవించకముందు భారతీయులు వైయక్తికంగా విజయ శిఖరాలను అధిరోహించినప్పటికీ భారత్ అనేక విధాల వెనుకబడిన దేశంగా ఉండిపోయింది. భారతీయులు భారత్ ఉన్నతికి, భారత్ తన ప్రజల సమున్నతికి పరస్పరం దోహదం చేసుకునే సానుకూల పరిస్థితులను మోదీ సృష్టించారు. 2047లో స్వాతంత్ర్య శతాబ్ది ఉత్సవాల శుభతరుణం నాటికి భారత్‌ను ప్రపంచ అగ్రగామి ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధిపరచాలనే దృఢసంకల్పం యావత్ భారతీయులలోను నెలకొల్పడంతో మోదీ పూర్తిగా సఫలమయ్యారు. ఈ అచంచల ఆశాభావంతోనే వర్తమాన భారత్ ప్రస్థానం సాగుతోంది. దేశీయంగా సకల రంగాలలో సాధిస్తున్న అభివృద్ధి అంతర్జాతీయ సమాజంలో భారత్‌కు ఒక సమున్నత స్థానాన్ని సమకూర్చింది. న్యూఢిల్లీలో ప్రతిష్ఠాత్మక జి%-%20 శిఖరాగ్ర సదస్సు సంపూర్ణంగా విజయవంతం కావడమే అందుకు నిదర్శనం. రాబోయే దశాబ్దాలు ఆసియావే అని, తద్వారా భవిష్యత్తు భారత్‌దే అన్న సందేశాన్ని ఆ శిఖరాగ్ర సదస్సు ద్వారా యావత్ప్రపంచానికి మోదీ పంపించారు. నెహ్రూ హయాంలో భారత్ ఆర్థికంగా చాలా బలహీనంగా ఉండేది. అయితే అంతర్జాతీయ వ్యవహారాలలో భారత్ ఒక ఉత్కృష్ట పాత్రను నిర్వర్తించడం వల్ల ఆ ఆర్థిక దుర్బలత్వం కనిపించకుండా పోయింది. అలీన విధానం నెహ్రూ రాజనీతి మంత్రం. అయితే జాతీయ ప్రయోజనాల పరిరక్షకుడుగా, విదేశాలలోని భారతీయ పౌరుల సంరక్షకుడుగా వ్యవహరించడం ద్వారా మోదీ తన దేశానికి, తనకు ఎనలేని పేరు ప్రతిష్ఠలు సమకూర్చారు. వివిధ దేశాలలో ఆపత్కర సంఘటనలు సంభవించినప్పుడు అక్కడి భారతీయులను సురక్షితంగా స్వదేశానికి తీసుకురావడంలో మోదీ చూపిన శ్రద్ధాసక్తులు ఆయనకు ప్రజాదరాన్ని అపారంగా పెంచాయి. భారతీయ పాస్‌పోర్ట్‌కు మున్నెన్నడూ లేని ప్రతిష్ఠను మోదీ సమకూర్చారనడంలో అతిశయోక్తి ఏ మాత్రం లేదు. స్వాతంత్ర్యోద్యమ కాలంలో గాంధీని దేశ ప్రజలు మహాత్ముడుగా గౌరవించారు. ఆధునికతావాదులు గుర్తించకపోయినప్పటికీ గాంధీలో వలే మోదీలో కూడా రుషిత్వం ఉన్నది. మహిళలకు సాధికారత కల్పించడం, గిరిజనులకు దేశ రాజకీయాలు, పాలనా రంగంలో సమున్నత స్థానం కల్పించడం, అవినీతి రహిత భారత్ కోసం రాజీలేని పోరాటం చేయడం ద్వారా మోదీ తనకు సొంత అభిమానుల సంఘాన్ని సృష్టించుకున్నారు.

# ప్రాధాన్యతలు మారకుంటే అధోగతే

ఇది పద్దెనిమిదో లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల సమయం. 'మేం అధికారంలోకి రాగానే ప్రజలకు ఇదిగో! ఇది చేస్తాం, ఇవిగో! ఇవే మా ప్రాధాన్యతలు, ప్రాథమ్యాలు' అంటూ రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలను ఏకరువు పెట్టడం మనం చూస్తున్నాం. మంచిదే, ఏం చేస్తారో చెప్పడం రాజకీయ పార్టీల ధర్మం. అధికార పీఠం ఎక్కగానే చెప్పింది చెప్పినట్టే చేసి చూపడం పార్టీల నైతికత. ఏం చేస్తారో తెలుసుకోవడం పౌరుల కనీస హక్కు. చెప్పిందే చేసినపుడు మెచ్చుకోవడం, తిరిగి ఎన్నుకోవడం ప్రజలకు ఉండాల్సిన కృతజ్ఞత. చెప్పిందే ధర్మంగా చేసే ప్రభుత్వాలున్నప్పుడు, చేసిన మంచిని ఆస్వాదించే ప్రజలున్నప్పుడు ప్రజాస్వామ్యంలో అంతకంటే సుగుణం ఏముంటది? కానీ, అవసరానికి అడుగడుగు దండాలు, అక్కర తీరగానే తీరొక్క గండాలు చందంగా సాగిన క్షుద్ర రాజకీయ క్రీడలెన్నిటినో దేశం చవిచూసింది. అందుకే ప్రజలు తమకున్న కొద్దిపాటి ప్రజాస్వామిక చైతన్యస్థాయి మేరకు ఏర్పడబోయే ప్రభుత్వాలు పరిపాలనలో ఏయే అంశాలకు ప్రాధాన్యతనిస్తున్నాయో గమనిస్తారు. ఒకవేళ ప్రజలు తమకున్న ఆ కొద్దిపాటి చైతన్యస్థాయిని ప్రదర్శించలేనపుడు ప్రజలను వెన్నంటి ఉండాల్సిన బాధ్యత సమాజంలోని మేధో బృందా లు, మేధో సమూహాలది. ఫలానా పథకాలు, కార్యక్రమాలు మీకు చాలా ముఖ్యం అంటూ ప్రజలకు విశదపరుస్తూ, ప్రభుత్వాలకూ సూచనలు, సలహాలు ఇచ్చే మేధో బృందాన్నే అభివృద్ధి చెందిన దేశాల్లో 'థింక్ ట్యాంక్' అంటారు. ఈ థింక్ ట్యాంక్ ఇచ్చే సూచనలు, సలహాలనే యూరోపు, అమెరికాల్లో ప్రధానులు, అధ్యక్షులు సైతం వింటూ నిర్ణయాలు తీసుకుంటుంటారు. నిజానికి క్షేత్రస్థాయి అనుభవమున్న కొద్దిమంది నాయకులను మినహాయిస్తే ప్రజల అవసరాలు ఏమిటి? ఎట్లా వాటిని సాధించాలనే దానిపైన రాజకీయ పార్టీల కంటే మేధావులకే బాగా తెలుస్తుంది. ఉదాహరణకుఅనే పెద్దాయన్నే తీసుకుందాం. ఈయన హార్వర్డ్ విశ్వవిద్యాలయ ఆచార్యుడు, అభివృద్ధి ఆర్థిక శాస్త్రవేత్త. ప్రపంచ బ్యాంకు చీఫ్ ఎకనమిస్ట్‌గా పని చేశాడు. ఈయన తన సహచరులు కలసి అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో సాధారణ ఆర్థిక నమూనాలను, నిర్మాణాత్మక మార్పులను గుర్తించడానికి పలు విధాల ప్రయత్నించారు. ముఖ్యంగా పేదరికం, అసమానతల నిర్మూలనకు 1970ల లో హెన్స్ సింగర్ చెప్పిన 'అభివృద్ధి నుండి వచ్చే ఆదాయాన్ని పేదల ఆస్తులుగా (విద్య) పెంచడం ద్వారా పేదరికాన్ని త్వరిత గతిన తగ్గించ వచ్చుననే ప్రతిపాదనను అధ్యయనం చేసి 'వృద్ధి పునః పంపిణీ' గ్రంథంతో సమాజ మార్పులో అర్థశాస్త్రానికున్న గుణాత్మక భాగస్వామ్యాన్ని వివరించారు. మన ఆర్థికవేత్త మాంటేక్ సింగ్ అహ్లూవాలియా ప్రొఫెసర్ చెనరీ అనుయాయుడే.

ప్రజల అవసరాల విషయంలో పార్టీలది, మేధావులది ప్రజాకోణం అయినపుడు ఇబ్బందిలేదు. కాకపోతే పార్టీలది రాజకీయ కోణం, ఎన్నికల కోణం కావడమే బాధాకరం. ఇందులో సాంప్రదాయ పార్టీలది, ప్రగతిశీల పార్టీలది వేర్వేరు దృక్కోణం. సెక్యులర్, నాన్ సెక్యులర్ పార్టీలది విరుద్ధ మార్గం. ఇక్కడే మేధో బృందాల (%ఙప్త్రఅఅని ఋఅఎం%) అవసరం దేశానికి ఎంతో ఉంది. సమాజంలో ఏ పొరలో ఏ సమస్య ఎంత కాలంగా ఏ మేరకు తిష్ఠ వేసి ఉందో, రూపుమాపేందుకు ఏ సమస్యకు ఏ పథకం, ప్రణాళికలు అవసరమో, నినాదప్రాయంగా కాకుండా 'సమ్మిళిత అభివృద్ధి'కి ఏ పనులను ప్రాధాన్యతా క్రమంలో ఎట్లా చేయాల్నో మేధావులు, పరిశోధకులు ఎప్పటికప్పుడు చెపుతుంటారు. ప్రజల్లో పేరు ప్రఖ్యాతులుంటాయి, పార్టీల్లో బలం పలుకుబడి ఉండవు. అందుకే మన పార్లమెంటరీ వ్యవస్థలో ఎగువ సభలను ఏర్పరచారు. మొదట్లో మేధావులను ఆయా పార్టీలు నామినేట్ చేసేవి. మేధో చర్చలు ఎగువ సభల్లో జరిగేవి. పెద్దల సభకు పిన్నలు, అచ్చు రాజకీయ నాయకులే ప్రవేశిస్తుండటంతో ఇప్పుడా మేధో చర్చలు కరువైనాయి. ఇక ప్రాథమ్యాలు, ప్రాధాన్యతల విషయానికొస్తే, ప్రాథమ్యాలు, ప్రాధాన్యతలను నిర్ణయించుకోవడం ద్వారా ప్రభుత్వాలు పరధ్యానంలోకి వెళ్లవు.

అనవసరమైన పనులలో చిక్కుకోకుండా నివారిస్తాయి, తద్వారా లక్ష్యాలను మరింత సమర్థవంతంగా, ప్రభావవంతంగా సాధించడానికి వీలు కలుగుతుంది. ప్రాధాన్యతలను నిర్దేశించుకోవడం అనేది అడ్డంకులను అధిగమించడానికి, సవాళ్లను ఎదుర్కొనేందుకు స్థిరంగా ఉండటానికి కూడా సహాయపడుతుందంటారు సామాజికవేత్తలు. ఆలోచనలనూ, తాత్త్వికతలనూ అందించే మేధావులు థింక్ ట్యాంక్, ఫ్యాక్ట్ ట్యాంక్ అయితే, అనుకున్నవీ ప్రజలకు అవసరమైనవి అమలు పరచే 'యాక్ట్ ట్యాంక్' దేశాభివృద్ధికి ఎప్పుడూ అవసరం, ఇప్పుడు మరీ అవసరం. ప్రజాస్వామ్యంలో రాజకీయ పక్షాలు వేటికవి విలక్షణంగా మేనిఫెస్టోలతో ప్రజలను ఆకర్షించే ప్రయత్నం చేస్తుంటా యి. అధికారం కట్టబెట్టినపుడు ఎవరేం చేశారన్నది ప్రజల అనుభవంలో ఉంది.

ఇప్పుడు దేశం ముందున్న సమస్యలేమిటి? వేటికి ప్రాధాన్యత ఇస్తారు? అంతర్జాతీయంగా ఏ విధానాలను అవలంబించడం ద్వారా దేశ ప్రతిష్ఠ ఇనుమడిస్తుందో కూడా పౌరులు ఆలోచిస్తారు, ఆలోచించాలి. ఆ మేరకే ఓటర్లుగా తమ వివేకాన్ని ప్రదర్శిస్తారు, ప్రదర్శించాలి. ఇదిట్లా ఉంటే సమాజాభివృద్ధి శ్రేయస్సు లక్ష్యంగా వివిధ కోణాల్లో పని చేసే వివిధ ఎన్‌పిఒలను, స్వచ్ఛంద సంస్థలను కూడా థింక్ ట్యాంక్‌లుగానే మనం పరిగణించాల్సి వుంది. ఇప్పుడు ముంబై కేంద్రంగా నడుస్తున్న చెప్పుకోదగిన స్వచ్ఛంద సంస్థల్లో ఒకటి. దేశ ఆర్థిక వ్యవహారాలపై లోతైన సమీక్షలను, సమగ్ర విశ్లేషణలను 'ప్రైస్' అందిస్తుంది. ప్రధానంగా దేశానికి సంబంధించిన వస్తువులు సదుపాయాల సముపార్జన, ఖర్చు, పొదుపు, జీవనం సమాలోచన, అనుబంధాలు అనుసరణలును తాజా నివేదికల ద్వారా బహిర్గత పరుస్తుంది. మరి, ఇప్పుడు లోక్‌సభ ఫలితాల అనంతరం ఏ పక్షానికి మెజార్టీ వచ్చి అధికారం చేపట్టినా, వాళ్ల ముందు ఎంత పెద్ద పనుల చిట్టా ఉన్నా దేనిదేనికి ప్రాధాన్యత ఇవ్వాలో కూడా తన వంతు బాధ్యతగా 'ప్రైస్' ముందస్తుగానే సూచించింది. అయితే ఏ అంశాలనైనా ప్రాధాన్యతల క్రమంలో గుర్తించేటప్పుడులను పరిగణనలోకి తీసుకోవాలంటాడు జెరెమీ గాడ్విన్.

అనుకున్న అంశాలకు నిజంగానే ప్రాధాన్యత లభించి అమలు జరిగే దశను ముందస్తుగానే పరికల్పనలో - ప్రతిబింబంగా, పునః ప్రతిబింబంగా ఊహించి సమీక్షించుకొని, దానికి స్థాయినిచ్చుకొని, శుద్ధపరచుకొని, పునః సమీక్షించుకొని, పునః పరిశీలన చేసుకొని, మరింత మెరుగు పరచుకొని ఫలితాలను నిర్ధారించుకున్న మీదటనే విషయాలకు ప్రాథమ్య క్రమం ఇవ్వాలని 8 చెబుతున్నాయి. ప్రపంచపటం మీద మనది యువక దేశమని జబ్బలు చరచుకుంటున్నా ఇది నినాదానికి, ఒక స్థాయి ప్రేరణకే పనికొచ్చేది మాత్రమే. దేశంలో 42 కోట్ల మంది యువత ఉండగా, గ్రామాల్లో 26 కోట్ల 80 లక్షలమంది, పట్టణాల్లో 15 కోట్ల 20 లక్షల మంది యువత నివసిస్తున్నారు. యువత ప్రతిభా నైపుణ్యాలే ప్రస్తుతానికైనా భవిష్యత్తులోనైనా దేశానికి మంచి వనరు. పార్టీలేవైనా ఒక దాన్ని మించి ఒకటి జనాకర్షక పథకాలకే మొగ్గు చూపుతున్న నేపథ్యంలో యువత శక్తియుక్తులను వెలికితేసే ప్రభుత్వా లు కొన్ని మాత్రమే, వాటి ప్రయత్నాలు కొంత మేరకే. సర్వీసు అంతా ఆదివాసీ, గ్రామీణ ప్రాంతాల్లో పని చేసిన అధ్యాపకుడిగా యథార్థమే చెప్పాల్సి వస్తే గ్రామీణ యువతకు అందుతున్న విద్య, ఉపాధి, నైపుణ్య శిక్షణ, ప్రోత్సాహం సరిపోయేటంతటివి ఎంతమాత్రం కావని చెప్పగలను. అట్లాగని పట్టణ యువత అంతా పెద్ద పెద్ద చదువుల్లో తలమునకలైనారని కాదు, అర్బన్ లేబర్‌గా మాత్రమే నగర యువత బతుకీడుస్తున్నారు. దేశ ప్రగతి నిజమైన వేగం పుంజుకోవాలంటే రానున్న కేంద్ర ప్రభుత్వానికి, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు 'ప్రైస్' తనవంతుగా తగు ప్రాథమ్యాలను సూచించింది. 'నైపుణ్యంతో కూడిన వర్క్‌ఫోర్స్ రూపొందడం కోసం అందరికీ నాణ్యమైన విద్యను అందించడం, వస్తువులు సేవలు అందరికీ అందుబాటులో ఉండేట్టు ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం, వైద్యసేవలను మెరుగుపరచడం, మౌలిక సదుపాయాల కల్పనకు ఆర్థిక తోడ్పాటును అనుసంధానించడం, జనాభాకు తగ్గట్టుగా ఉద్యోగాల కల్పనకు పూనుకోవడం, అభివృద్ధి పంపిణీని పెంచి అసమానతలను తగ్గించడం' అనే ఈ ఆరు ప్రాథమ్యాలతో పాటు సామాజిక భద్రతనూ 'ప్రైస్' ఘోషించింది.

# ఉపాధ్యాయులపై లాఠీచార్జ్ చేయించిన నారాయణఖేడ్ ఆర్డీఒ పై చర్యతీసుకోవాలి

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ సిరిసిల్ల:** నిబంధనల ప్రకారం టిఎ/డిఎ చెల్లించలన్నందుకు పోలీసుల బలప్రయోగం చేశారు ఇలాంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తూ బాధ్యులైన అధికారులపై చర్య తీసుకోవాలి. ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు నిబంధనలప్రకారం రెమ్యూనరేషన్ చెల్లించాలని అడిగినందుకు ఉపాధ్యాయులపై పోలీసులతో లాఠీ చార్జి చేయించిన అధికారులపై మరియు లాఠీలతో దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని ఎస్.టి.యు రాజన్న సిరిసిల్ల డిమాండ్ చేశారు. రెమ్యూనరేషన్ చెల్లింపులో తేడా ఎందుకని ప్రశ్నించినందుకు ఉపాధ్యాయులపై ఆర్డీఒ ఆదేశాల మేరకు పోలీసులు విచక్షణా రహితంగా లాఠీచార్జి చేసి ఉపాధ్యాయులను గాయపరిచారు. నిబంధనలను పాటించకుండా, ప్రశ్నించిన ఉపాధ్యాయులపై దౌర్జన్యం చేసిన ఆర్డీఒ మరియు పోలీసులపై చర్య తీసుకోవాలని ఎస్.టి.యు రాజన్న సిరిసిల్ల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డిమాండ్ చేశారు

# కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు

## - కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కవ్వంపల్లి

**తెలంగాణ క్యాపిటల్ మానకొండూర్ నియోజికవర్గ ప్రతినిది :** ఈ నెల 13 న జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో అలుపెరగకుండా , ఎండలను సైతం లెక్క చేయకుండా శ్రమకోర్చి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపు కోసం కృషి చేసిన ప్రతీ ఒక్క కార్యకర్తకు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకోండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కి మద్దతుగా గ్రామాల్లో విస్తృతస్థాయిలో ప్రచారం నిర్వహించడమే కాకుండా పోలింగ్ ప్రశాంతంగా జరగడానికి దోహదపడ్డ పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, బూతు, క్లస్టర్ ఇన్చార్జిలతోపాటు పార్టీ నాయకులు,కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలకు ఆయన రుణ పడి ఉంటానని ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల్లో పార్టీ శ్రేణుల కృషి వల్లనే మానకొండూర్ నియోజకవర్గం మొత్తంలో పోలింగ్ శాతం అధికంగా నమోదయిందని ఆయన పేర్కొన్నారు. మానకొండూరు నియోజకవర్గంలో పోలింగ్ సుమారుగా 77.75 శాతం నమోదు కాగా, కరీంనగర్ నియోజకవర్గంలో 60.51 శాతం, చొప్పదండి నియోజకవర్గంలో 75.36 శాతం, వేములవాడ నియోజకవర్గంలో 74.44 శాతం, సిరిసిల్ల నియోజకవర్గంలో 75.27 శాతం, హుజురాబాద్ నియోజకవర్గంలో 73.82 శాతం,హుస్నాబాద్ నియోజకవర్గంలో 72.54 శాతం పోలింగ్ జరిగినట్టు ఎమ్మెల్యే పేర్కొన్నారు. భవిష్యత్తులో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లోను పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా కలిసికట్టుగా కృషి చేయాలని ఆయన కోరారు.



## బండి గెలుపు ఖాయం

**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ బెజ్జంకి:** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్ గెలుపు ఖాయమైనదని కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దేశాభివృద్ధి మోడీ వల్ల సాధ్యమవుతుందని యువతతో పాటు పలువురు విశ్వసించి, బిజెపి పార్టీకి రాష్ట్రవ్యాప్తంగా ఓటు వేసినట్లు ఆయన అభిప్రాయపడ్డారు.

# 20 వేల కోట్లు ఖర్చు చేసినా గంగ ఎందుకు మురికి పట్టింది?

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ తాను దత్తత తీసుకున్న వారణాసి గ్రామాలను ఎందుకు వదిలేశారని, రూ. 20 వేల కోట్లు ఖర్చు చేసినా గంగా నది ఎందుకు మురికిగా తయారైందని కాంగ్రెస్ మంగళవారం ప్రశ్నించింది. ప్రధాని మోడీ వారణాసి నుంచి తన నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన రోజుల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ స్పందిస్తూ, మాజీ ప్రధాని కానున్న మోడీ వారణాసిలో తన 'వైఫల్యాలకు' సమాధానం ఇవ్వాలని కోరారు. 'ఇప్పటి ప్రశ్నలు: రూ. 20 వేల కోట్లు వ్యయం చేసిన తరువాత గంగ ఎందుకు మురికి పట్టింది? తాను 'దత్తత' తీసుకున్న వారణాసి గ్రామాలను ప్రధాని ఎందుకు వదిలేశారు? వారణాసిలో మహాత్మా గాంధీ వారసత్వ సంపద విధ్వంసానికి ప్రధాని ఎందుకు కృతనిశ్చయంతో ఉన్నారు?' అని రమేష్ 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొన్నారు. మోడీ 2014లో వారణాసికి వచ్చినప్పుడు 'మా గంగా నే ముఝే బులాయా హైహ' (గంగా మాత నన్ను పిలిచింది) అని చెప్పారని, పవిత్ర గంగ జలాలను పరిశుద్ధం చేస్తానని వాగ్దానం చేశారని, కానీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆయన 'ఆపరేషన్ గంగ' పేరును 'నమామి గంగే'గా మార్చారని రమేష్ విమర్శించార. 'పది సంవత్సరాల తరువాత 'నమామి గంగే' ప్రాజెక్ట్ ప్రభుత్వ ఖజానా నుంచి రూ. 20 వేల కోట్లక పైగా ఖర్చు చేయించింది. ఫలితాలు ఇవిగో: కలుషిత నది ప్రాంతాలు 51 నుంచి 66కు పెరిగాయి. ప్రమాదకర బ్యాక్టీరియా సురక్షిత స్థాయిల కన్నా 40 రెట్లు అధికంగా ఉందని, యాంటీబయాటిక్ నిరోధక బ్యాక్టీరియా ఇప్పుడు ఆ నీటిలో కనిపిస్తోందని 71 శాతం పర్యవేక్షక కేంద్రాలు తెలిపాయి' అని ఆయన పేర్కొన్నారు. పన్ను చెల్లింపుదారుల డబ్బులో రూ. 20 వేల కోట్లు ఎక్కడికి వెళ్లాయి?

# విపత్తుల ఫలితం 5 లక్షల మందికి నిరాశ్రయం

న్యూఢిల్లీ : భారత్‌లో 2023లో వరదలు, తుపానులు, భూకంపాలు, ఇతర విపత్తుల కారణంగా ఐదు లక్షల మంది ప్రజలు నిరాశ్రయులయ్యారని మంగళవారం విడుదలైన ఒక ప్రపంచ నివేదిక వెల్లడించింది. 2022లోని సంఖ్య కన్నా ఇది బాగా తక్కువ. ఆ ఏడాది సుమారు 25 లక్షల మంది నిరాశ్రయులు అయ్యారు. నిరుడు హిమాలయ ప్రాంత రాష్ట్రాలు హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో ప్రాణాంతక వరదలు అపార విధ్వంసం సృష్టించాయి. నిరుడు అక్టోబర్‌లో సిక్కింలో హిమానీ సరస్సు వరదలకు కారణం కాగా జలవిద్యుత్ డ్యామ్ కూలిపోయి 100 మందికి పైగా దుర్మరణం చెందారు. మరి 80 వేల మందికి పైగా బాధితులయ్యారు. 'అత్యంత వరద బాధిత కేంద్రం'గా గుర్తించిన ఢిల్లీలో 2023 జూలై 9న భారీ వర్షాల అనంతరం యమునా నది పొంగి ప్రవహించడంతో అధికారులు ప్రజలను ఇళ్లలో నుంచి ఖాళీ చేయించవలసి వచ్చింది. జెనీవా కేంద్రంగా గల అంతర్గత నిరాశ్రయ పర్యవేక్షణ కేంద్రం (ఐడిఎంసి) నివేదిక ప్రకారం, దేశ రాజధానిలో సుమారు 27 వేల మంది నిరాశ్రయులు అయ్యారు. జూలై 9న కేవలం 24 గంటల్లో ఢిల్లీలో 153 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. 1982 జూలై 25 తరువాత ఢిల్లీలో ఒక్క రోజులో అత్యధిక వర్షపాతం నమోదైంది. మొత్తంగా దక్షిణాసియాలో 2023లో అంతర్గతంగా సుమారు 37 లక్షల మంది నిరాశ్రయులు అయ్యారు.



విపత్తుల వల్ల నిరాశ్రయులు అయినవారి సంఖ్య 36 లక్షలు, 2018 తరువాత అదే కనిష్ఠ సంఖ్య. విపత్తుల వల్ల నిరాశ్రయుల సంఖ్య పతనానికి ఎల్ నినో ప్రభావం కొంత వరకు కారణం అని పరిశోధకులు సూచించారు. ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాకాలంలో సగటు కన్నా తక్కువ వర్షపాతం నమోదైందని, బలహీన తుపాను సీజన్ మరొక కారణమని వారు పేర్కొన్నారు. అయితే, వరదలు, తుపానులు తరచు అవే ప్రాంతాల్లో సంభవించి ప్రజలను నిరాశ్రయులను చేస్తూనే ఉన్నాయి. విపత్తుల వల్ల జనం నిరాశ్రయులు కాకుండా ఏ దేశమూ తప్పించుకోజాదని ఐడిఎంసి డైరెక్టర్ అలెగ్జాండ్రా బిలాక్ పేర్కొన్నారు.

# మద్యం పాలసీ కేసులో నిందితురాలిగా ఆప్

## - ఒక కేసులో రాజకీయ పార్టీని నిందితురాలిగా చేర్చడం ప్రథమం
## - కోర్టుకు తెలిపిన దర్యాప్తు సంస్థ ఇడి - సిసోడియా బెయిల్ పిటిషన్‌కు అభ్యంతరం

న్యూఢిల్లీ : మద్యం పాలసీ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)ను నిందితురాలిని చేయనున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) మంగళవారం ఢిల్లీ హైకోర్టుకు తెలియజేసింది. ఆప్ చీఫ్, ఢిల్లీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్‌తో సహా పార్టీ కీలక నేతలు ముగ్గురు ఈ కేసులో ఇప్పటికే జైలుకు వెళ్లిన విషయం విదితమే. కాగా, ఒక కేసులో ఒక రాజకీయ పార్టీని నిందితురాలిగా చేర్చడం ఇదే మొదటి సారి కాగలదు. కేసులో అనుబంధ చార్జిషీట్ దాఖలు చేయనున్నట్లు, పార్టీని కూడా నిందితురాలిగా చేర్చనున్నట్లు దర్యాప్తు సంస్థ కోర్టుకు తెలిపింది. ఆప్ నేత, ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా బెయిల్ పిటిషన్‌ను కోర్టు విచారిస్తోంది. ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో సిసోడియా బెయిల్ అభ్యర్థనను వ్యతిరేకిస్తూ ఇడి కోర్టుకు ఆ విషయం తెలిపింది.

కేసులో అభియోగాల నమోదు ప్రక్రియను జాప్యం చేసేందుకు నిందితులు సంఘటిత యత్నాలు చేస్తున్నారని ఇడి న్యాయవాది ఆరోపించారు. సిసోడియాకు బెయిల్ కోరుతూ ఆయన న్యాయవాది మనీలాండరింగ్, అవినీతి కేసులో ఇడి, సిబిఐ ఇంకా అరెస్టులు జరుపుతూనే ఉన్నాయని, విచారణ త్వరగా ముగిసే అవకాశం లేదని కోర్టుకు నివేదించారు. ఎక్సైజ్ పాలసీ కుంభకోణంలో మనీ లాండరింగ్ వ్యవహారాన్ని ఇడి దర్యాప్తు చేస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో ప్రచారానిక వీలుగా కేజ్రీవాల్‌కు సుప్రీం కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన కొన్ని రోజుల తరువాత ఇడి ఆ విషయం తెలియజేసింది. ఆప్‌ను నిందితురాలిగా చేర్చడం గురించి సుప్రీం కోర్టు నిరుడు అక్టోబర్‌లో ప్రస్తావించింది.





ఇడి వాదనల ప్రకారం మద్యం పాలసీ కేసులో ఆప్ ముడుపులు అందుకున్నట్లయితే రాజకీయ పార్టీని ఎందుకు నిందితురాలిగా ప్రస్తావించడంలేదని సుప్రీం కోర్టు దర్యాప్తు సంస్థను అడిగింది. 'మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ)కు సంబంధించినంత వరకు మీ మొత్తం కేసు ఒక రాజకీయ పార్టీకి ప్రయోజనాలు అందాయి. ఆ రాజకీయ పార్టీని ఇప్పటికీ నిందితురాలిగా, కక్షిదారుగా చేర్చలేదు. దానికి మీరు ఎలా సమాధానం ఇస్తారు? మీ వాదన ప్రకారం రాజకీయ పార్టీ లబ్ధిదారు' అని న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, ఎస్‌వి భట్టితో కూడిన ధర్మాసనం పేర్కొన్నది. తమ ప్రశ్న 'ఏ రాజకీయ పార్టీని ఇరికించడానికి కాదు' అని, 'కేవలం ఒక న్యాయపరమైన ప్రశ్న' అని ఆ మరునాడు కోర్టు స్పష్టం చేసింది.

# మెజార్టీ స్థానాలలో గెలువబోతున్నాం: కెటిఆర్



రాజన్న సిరిసిల్ల : పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఈ దేశంలో ప్రాంతీయ పార్టీలే హవా కొనసాగించబోతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇండియా, ఎన్డీఏ కూటమిలకు స్పష్టమైన మెజార్టీ వచ్చే పరిస్థితి లేదు అని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. ఇండియా, ఎన్డీఏ కూటమిలో లేని పార్టీలు.. బీఆర్ఎస్, వైఎస్సార్‌సీపీ, బీజూ జనతాదళ్ లాంటి ప్రాంతీయ శక్తులే కేంద్రంలో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాయి. ఐదు నెలలు టైం పాస్‌గా నడిపింది కాంగ్రెస్ ప్రభుత్వం. ప్రజల సమస్యల పట్ల అవగాహన లేకుండా.. అన్ని చిల్లరమల్లర అంశాలు తీసుకుని మేడిగడ్డ, శ్వేతపత్రాలు, ఫోన్ ట్యాపింగ్ వంటి అంశాలపై ఫోకస్ చేసి ప్రజల దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం యత్నించిందని కేటీఆర్ మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ సైనికులు అద్భుతమైన పోరాట పటిమ ప్రదర్శించారు. ఈ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించబోతున్నాం. తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ అత్యధిక స్థానాల్లో గెలవబోతుంది. ఈనాడైనా ఏనాడైనా బీఆర్ఎస్ పార్టీనే తెలంగాణ ప్రయోజనాలకు శ్రీరామరక్ష అని ప్రజలకు అర్థమైంది. ఆ రెండు పార్టీలు సన్నాయి నొక్కులు నొక్కడానికి, విమర్శలు చేయడానికి, కేసీఆర్‌ను దూషించడానికి పరిమితం అయ్యాయి. తెలంగాణకు ఏం చేయకపోయినా అడ్డగోలు విమర్శలు చేశాయి. వీరి వల్ల ఏం కాదని ప్రజలకు అర్థమైపోయింది. ఈ ఎన్నికల్లో చేసిన కృషి స్థానిక సంస్థల ఎన్నికలకు పునాది కాబోతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు.

**కాంగ్రెస్‌కు ప్రజాక్షేత్రంలో పరాభవం తప్పదు..**

ఈ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీకి అయితే పరిస్థితి బాగుండదు. ఈ ఐదు నెలల్లోనే ఎక్కడ లేని వ్యతిరేకతను మూటగట్టుకుంది. ఐదు నెలల్లోనే అసాధారణ వ్యతిరేకత వచ్చింది. క్షేత్ర స్థాయిలో బాగాలేదు. అడ్డగోలు హామీలిచ్చి నెరవేర్చలేదనే కోపంతో ప్రజలు ఉన్నట్లు పలువురు నాయకులు చెబుతున్నారు. ఈ ఎన్నికల తర్వాతనైనా కాంగ్రెస్ బుద్ధి తెచ్చుకొని 420 హామీలు అమలు చేయకపోతే ప్రజాక్షేత్రంలో పరాభవం తప్పదు అని కేటీఆర్ హెచ్చరించారు.

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కష్టపడ్డ గులాబీ సైనికులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ బస్సు యాత్రతో ఆదిలాబాద్ నుంచి అలంపూర్ దాకా గులాబీ సైన్యంలో గుండెల నిండా ఆత్మవిశ్వాసం కనబడుతోంది కేటీఆర్ స్పష్టం చేశారు. శాసనసభ ఎన్నికల్లో పరాభవం పాలైనప్పటికీ, రకరకాల కుట్రలు, కుతంత్రాలతో పార్టీలో నుంచి నాయకులు తీసుకోని పోయినప్పటికీ, గ్రామగ్రామనా, ప్రతి పట్టణంలో మొక్కవోని దీక్షతో గులాబీ సైనికులు పని చేశారు. ఒక వైపు క్షేత్ర స్థాయిలో నాయకులు, కార్యకర్తలు బలంగా పని చేశారు. మరోవైపు సోషల్ మీడియాలో ప్రత్యర్థుల దుష్ప్రచారాలు, విమర్శలను తిప్పికొడుతూ అద్భుతంగా పని చేసిన సోషల్ మీడియా వారియర్స్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు. ప్రభుత్వం కేసులు పెట్టే ప్రయత్నం చేసినా చురుకుగా పని చేసి బీఆర్ఎస్ పార్టీ గెలవాల్సిన అవశ్యకతను వివరించారు అని కేటీఆర్ తెలిపారు.

**కేసీఆర్ పోరు బాటతో కార్యకర్తల్లో ఉత్సాహం, జోష్..**

కాంగ్రెస్ ప్రభుత్వం దాడులను, కేసులను, కుట్రలను, కుతంత్రాలను, స్వార్థపరుల రాజకీయ ఎత్తుగడలను తిప్పికొట్టారు. మొక్కవోని ధైర్యంతో ముందుకు పోయాం. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చేపట్టిన కేసీఆర్ బస్సు యాత్ర రాష్ట్ర రాజకీయాలను ఒక మలుపు తిప్పింది. 17 రోజుల బస్సు యాత్రతో జాతీయ పార్టీల నాయకత్వాలు దిగివచ్చాయి. ఏ జిల్లాకు పోయినా, నియోజకవర్గం, పట్టణం పోయినా కేసీఆర్‌కు బ్రహ్మరథం పట్టారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ దాకా గులాబీ సైన్యంలో గుండెల నిండా ఆత్మవిశ్వాసం కనబడుతోంది. గులాబీ సైనికులు రెండు జాతీయ పార్టీలకు ముచ్చెటమలు పట్టించారు. కేసీఆర్ పోరు బాటకు జనం నుంచి వచ్చిన స్పందనతో కార్యకర్తల్లో ఉత్సాహం జోష్ వచ్చింది అని కేటీఆర్ తెలిపారు.

# తెలంగాణలో పోలింగ్ లెక్కలు తేలాయి

## - భువనగిరి టాప్ - హైదరాబాద్ లీస్ట్

పోలింగ్ ఎట్ 66.3 శాతం–2019 పోలింగ్ పర్సెంటేజి 62శాతమే–4శాతం అధికం3,32,16,348మంది లో 2,20,24,806 మంది ఓటు నమోదుభువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో 76.78శాతంహైదరాబాద్ పార్లమెంట్ స్థానంలో 48.48శాతం అత్యల్ప ఓటింగ్అత్యధికంగా నర్సాపూర్ అసెంబ్లి సెగ్మెంట్‌లో 84.25శాతంమలక్‌పేట్ అసెంబ్లి%ు% సెగ్మెంట్ పరిధిలో కేవలం 42.76శాతంతో అత్యల్ప పోలింగ్–ఓటర్లకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపిన సీఈవో వికాస్‌రాజ్ హైదరాబాద్, ఆంధ్రప్రభ : తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ 66.3శాతంగా నమోదైంది. ఎన్నికల సంఘం మంగళవారంనాడు రాత్రి తుది పోలింగ్ శాతాన్ని అధికారికంగా వెల్లడించింది. తొలుత పోలింగ్ రోజున ట్రెండ్స్‌ను అంచనా వేసిన ఈసీ 70శాతం దాటనుందని అంచనా వేసినప్పటికీ సమయం పొడిగించిన నేపథ్యంలో 6 గంటల తర్వాత పెద్దగా ఓట్లు పోల్ కాలేదు. దీంతో తుది పోలింగ్ శాతం 66.3శాతానికి పరిమితమైంది. అయితే 2019లోక్‌సభ ఎన్నికల్లో నమోదైన 62.77శాతాన్ని అధిగమించడం విశేషం. .17లోక్‌సభ నియోజకవర్గాలలో 3,32,16,348మంది ఓటర్లకుగానూ 2,20,24,806మంది ఓటర్లు ఓటేశారు. ఇది మొత్తంగా 66.3శాతానికి చేరుకుంది. 2,18,14,035 మంది ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకొని నేరుగా ఓటేయగా, 2,10,771మంది పోస్టల్ బ్యాలెట్, హోంఓటింగ్ విధానంలో పోలింగ్‌లో పాల్గొన్నారు. అత్యధికంగా భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో 76.78శాతం పోలింగ్ జరగ్గా, హైదరాబాద్‌లో 48.48శాతం అత్యల్ప ఓటింగ్ నమోదైంది.

**నియోజకవర్గాల వారీగా పోలింగ్ శాతం**

ఆదిలాబాద్ 74.03భువనగిరి 76.78చేవెళ్ల 56.50హైదరాబాద్ 48.48కరీంనగర్ 72.54ఖమ్మం 76.09మహబూబాబాద్ 71.85మహబూబ్‌నగర్ 72.43మల్కాజ్‌గిరి 50.78మెదక్ 75.09నాగర్‌కర్నూలు 69.46నల్గొండ 74.02నిజామాబాద్ 71.92పెద్దపల్లి 67.87సికింద్రాబాద్ 49.04వరంగల్ 68.86జహీరాబాద్ 74.63నర్సాపూర్ అసెంబ్లి సెగ్మెంట్‌లో 84.25శాతం పోలింగ్ నమోదై మొదటి స్థానంలో నిల్చింది.

మలక్‌పేట్ అసెంబ్లి సెగ్మెంట్ పరిధిలో కేవలం 42.76శాతంతో అత్యల్ప పోలింగ్ శాతం నమోదైంది. ఇక ఓటర్లు ఎక్కువగా ఓటింగ్‌లో పాల్గొన్న పెద్ద నియోజకవర్గంగా మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానం నిలిచి 3,85,149మంది ఓటర్లు ఇక్కడ ఓటేశారు.

అత్యల్ప సంఖ్యలో ఓటర్లు భద్రాచలం నియోజకవర్గంలో 1,05,383 మంది పోలింగ్‌లో పాల్గొని ఓటేశారు. అయితే ఎండ తీవ్రత, వరుస సెలవులు ఉన్నప్పటికీ ఎన్నికల సిబ్బంది, ఎన్నికల సంఘం తీసుకున్న చర్యల కారణంగానే హైదరాబాద్ మినహా రాష్ట్రమంతటా పోలింగ్ సంతృప్తికర స్థాయిలోనే జరిగిందని సీఈవో వికాస్‌రాజ్ పేర్కొన్నారు. ఎన్నికల సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపి అభినందించారు. ఓటింగ్‌లో పాల్గొన్న ఓటర్లకు, సిబ్బందికి, అన్ని వర్గాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సీసీటీవీ పర్యవేక్షణలో ఈవీఎంలను భద్రపర్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో వచ్చే నెల 4న రాష్ట్రంలో ఏర్పాటు చేసిన 34 కౌంటింగ్ కేంద్రాలలో ఓట్ల లెక్కింపు జరుగుతందని తెలిపారు.

తెలంగాణలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ శాతం 65.67శాతానికి పెరిగింది. తుది పోలింగ్ వివరాలను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ వెల్లడించారు. అత్యధికంగా భువనగిరిలో 76.78శాతం పోలింగ్ నమోదైందని.. అత్యల్పంగా హైదరాబాద్‌లో 48.48శాతం నమోదైనట్లు ప్రకటించారు. నర్సాపూర్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో అత్యధికంగా 84.25శాతం, మలక్‌పేట అసెంబ్లీ సెగ్మెంట్‌లో అత్యల్పంగా 42.76శాతం నమోదైందని చెప్పారు. 2019 లోక్‌సభ ఎన్నికలతో పోలిస్తే 3శాతం పోలింగ్ పెరిగిందన్నారు.

జూన్ 4న 34 కేంద్రాల్లో ఓట్ల లెక్కింపును నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆదిలాబాద్‌లో 74.03శాతం, చేవెళ్లలో 56.40, కరీంనగర్‌లో 72.54, ఖమ్మంలో 76.09శాతం, మహబూబాబాద్‌లో 72.43శాతం, మల్కాజ్‌గిరిలో 50.78శాతం, మెదక్‌లో 75.09శాతం, నాగర్ కర్నూల్‌లో 69.46శాతం, నల్గొండలో 74.02శాతం, నిజామాబాద్‌లో 71.92శాతం, పెద్దపల్లిలో 67.87శాతం, సికింద్రాబాద్‌లో 49.04శాతం, వరంగల్‌లో 68.86శాతం, జహీరాబాద్‌లో 74.63శాతం పోలింగ్ నమోదైందని సీఈవో వికాస్ రాజ్ వివరించారు. ఇక కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో 51.61శాతం పోలింగ్ నమోదైందని వెల్లడించారు